# 7న సీఎం సభ

## లక్ష మందితో సీఎం బహిరంగ సభ



**నల్లగొండ-నవభూమిటె** ప్రభుత్వం ఏర్పడి ఏడాది నిండుతున్న సందర్భంగా జిల్లా కేంద్రం సమీపంలో ఎస్ఎల్‌బీసీ వద్ద ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పక్కన లక్ష మందితో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ నిర్వహిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఈనెల 7న సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనల నిమిత్తం రానుండగా, ఏర్పాట్లను మంత్రి గురువారం పరిశీలించారు. వైద్య కళాశాల నూతన భవనాల వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. సీఎం పర్యటనలో భాగంగా సుమారు రూ.1000కోట్లతో చేపట్టిన బ్రాహ్మణవెల్లెంల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ చానల్స్ ప్రారంభిస్తారని తెలిపారు. 2008లో వైఎస్ హయాంలో ఈ పనులు మంజూరు కాగా, 80శాతం పూర్తయ్యాయని, గత ప్రభుత్వం ఈ పనులను పట్టించుకోలేదన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు పూర్తిచేశామని తెలిపారు. బ్రాహ్మణవెల్లెంల ద్వారా సుమారు లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని, భూగర్భజలాలు పెరుగుతాయన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎస్ఎల్‌బీసీ పనులకు సైతం సీఎం రూ.4,540కోట్లు మంజూరు చేశారని, అమెరికా నుంచి బోరింగ్ యంత్రం పరికరాలు రానున్నాయని తెలిపారు. ఎస్ఎల్‌బీసీ పూర్తయితే 4,000 నుంచి 6,000 క్యూసెక్కుల నీటితో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. సీఎం యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో యూనిట్-2లో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించి ఎస్ఎల్‌బీసీ గంధంవారిగూడెం వద్ద రూ.275 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభిసారని తెలిపారు. అక్కడే రూ.40కోట్లతో నిర్మిస్తున్న నర్సింగ్ కళాశాలకు శంకుస్థాపన చేస్తారన్నారు.

### భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కి

# ఘననివాళి

- టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఒగ్గు దేవయ్య మాదిగ
- టి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు



**పెన్‌పహాడ్, డిసెంబర్ 6 నవభూమి:** మండలంలో ఈరోజు రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి, అట్టడుగు బడుగు, బలహీన అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని టీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఒగ్గు దేవయ్య మాదిగ అన్నారు. మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం టీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కృషి వలనే పేద, దళిత వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయని తెలిపారు. రాజ్యాంగ మౌలిక సూత్రాల అనుగుణంగా ప్రజలకు స్వేచ్ఛ, సమానత్వం, ప్రజలకు కల్పిస్తూ పాలకులు ప్రజలకు పరిపాలన అందిస్తున్నారని చెప్పారు. దేశ ప్రజలకు ఆయన ఒక దిక్సూచి అని కుల వివక్షత సామాజికపరమైన అసమానతలకు వ్యతిరేకంగా ప్రజలకు సామాజిక న్యాయం కావాలనే సంకల్పంతోనే రాజ్యాంగ నిర్మాణానికి శ్రీకారం చుట్టారని, పేద ప్రజల అభ్యున్నతికి పాలకులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి మీసాల సోమయ్య మాదిగ నాగులపాడు గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల ఇంద్రయ్య మాదిగ ప్రధాన కార్యదర్శి మీసాల వెంకన్న పెద్దలు మామిడి చిన్న రాములు మేడి నాగయ్య మీసాల లింగయ్య అంక పాక శ్రీను మచ్చ రామచంద్రు మామిడి నాగరాజు మీసాల నాగయ్య మీసాల నవీన్ తదితరులు పాల్గొన్నారు.




నవభూమి
నల్లగొండ
అనుబంధం
07 డిసెంబర్,2024 శనివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


### బిఆర్ఎస్ పార్టీ నేతలను అక్రమ

# అరెస్టులతో ఆపలేరు

- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్



**పెన్‌పహాడ్, డిసెంబర్ 6 నవభూమి:** బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్టులను రాజ్యాంగ ఉల్లంఘనైనా అని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దొంగరి యుగేందర్ అన్నారు. కొందరి బిఆర్ఎస్ నేతల హౌస్ అరెస్టు లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తుగా మండలంలోని కొంతమంది బిఆర్ఎస్ నాయకులను పెన్ పహాడ్ పోలీస్ స్టేషన్లో శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి యుగంధర్ మాట్లాడుతూ పోలీసులు రాజ్యాంగానికి, చట్టానికి లోబడి పని చేయాలన్నారు.కాంగ్రెస్ నేతలు చెబుతున్న మార్పు... నిర్బంధాలు, అక్రమ అరెస్టులు, రాజ్యాంగ ఉల్లంఘనలేనని ఎద్దేవా చేశారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలు అమలు చేయలేదు... కానీ ఏడో గ్యారెంటీగా రాజ్యాంగ ఉల్లంఘనలు జరుగుతున్నాయన్నారు పోలీసులను అడ్డుపెట్టుకొని గొంతు నొక్కాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, ఒగ్గు గోపి, మచ్చ గురవయ్య,ఎలావుల జగన్, మేకల శ్రీను,బచ్చలకూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### బియ్యం పరిశ్రమ రైతుకు, మిల్లర్లకు

# లాభం చేకూర్చేలా ఉండాలి



# అంగరంగ వైభవంగా దూపహాడ్ గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి





**పెన్‌పహాడ్,డిసెంబర్ 6 (నవభూమి)** మండల పరిధిలోని దుపహాడ్ గ్రామము లో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ సృష్టికర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాటం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతిని శుక్రవారం ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా టిఎమ్ఆర్పిఎస్ అధ్యక్షులు కత్తి ఉపేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతకు భారతదేశంలో ఉన్నటువంటి అనేక కుల సంఘాలు అందరూ విధేయత ఉండాలని భారతదేశానికి ఒక దిక్సూచి మేధావి అయినవో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి భారతజాతి మొత్తము ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని ఆయన ఆశయ సాధనలో దండోరా కీలక పాత్ర పోషించి,అనేక సామాజిక అంశాలపై చైతన్యం తీసుకొచ్చిన ఘనత దండోరాదని,ఆయన లేకపోయినా ఆయన ఆశయాలు ఈ దేశంలో ఉన్నాయని ఆయన చూయించిన మంచి మార్గంలోనే భారత బావి పౌరులంతా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో గుగ్గిళ్ళ ప్రేమ్ కుమార్ గుగ్గిళ్ళ హుస్సేన్ జిల్లా శ్రీను గుగ్గిళ్ళ సుధాకర్ గుగ్గిళ్ళ అంజయ్య జడ వీరయ్య పల్లేటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి

### దూపహాడ్ గ్రామంలో మాజీ సర్పంచ్ బిట్టు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వర్ధంతి

**పెన్‌పహాడ్,డిసెంబర్ 6 (నవభూమి)** మండల పరిధిలోని దుపహాడ్ గ్రామము లో ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ సృష్టికర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అలుపెరుగని పోరాటం చేసిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వర్ధంతిని శుక్రవారం ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ధూపహాడ్ మాజీ సర్పంచ్ గడ్డిపల్లి ఎల్ 27 లిఫ్ట్ మాజీ చైర్మన్ బిట్టు నాగేశ్వరరావు గారు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతకు భారతదేశంలో ఉన్నటువంటి అనేక కుల సంఘాలు అందరూ విధేయత ఉండాలని భారతదేశానికి ఒక దిక్సూచి మేధావి అయినవో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి భారతజాతి మొత్తము ఆయన ఆశయ సాధన కోసం పనిచేయాలని ఆయన ఆశయ సాధనలో దండోరా కీలక పాత్ర పోషించి,అనేక సామాజిక అంశాలపై చైతన్యం తీసుకొచ్చిన ఘనత దండోరాదని,ఆయన లేకపోయినా ఆయన ఆశయాలు ఈ దేశంలో ఉన్నాయని ఆయన చూయించిన మంచి మార్గంలోనే భారత బావి పౌరులంతా కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు



### బియ్యం పరిశ్రమ రైతుకు, మిల్లర్లకు

# లాభం చేకూర్చేలా ఉండాలి

- రైతులను మిల్లర్లను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదు.... మంత్రి తుమ్మల
- ఐకెపిలో ధాన్యం అమ్మిన రైతులు ఆనందంగా ఉన్నారు... మంత్రి పొన్నం





**మిర్యాలగూడ నవభూమి, డిసెంబర్ 6:-** బియ్యం పరిశ్రమ అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రైస్ మిల్లర్లకు, రైతుకు లాభం చేకూర్చేలా ఉండాలని అందరూ బాగుండాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మిర్యాలగూడ మండలం బాదలాపూర్ గ్రామపంచాయతీ శివారులోని సూర్యతేజ పార్ బాయిల్డ్ మోడ్రన్ రైస్ మిల్లులో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సుమారు రూ. 4 కోట్ల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన ధాన్యం నిల్వ సైలోలను ఆయన ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సైలో ఏర్పాటు చేయడం మిల్లర్ కొనుగోలు సామర్థ్యం పెరిగే అవకాశం, కొనుగోలు చేసిన ధాన్యం చెడిపోకుండా ఉండే అవకాశం ఉన్నందున భవిష్యత్తులో మిల్లుల ముందు ట్రాక్టర్లు బారులు తీరే సమస్య ఉండదని ఆయన తెలిపారు. ఒక్కో సైలోలో 50,000 బస్తాల ధాన్యం నిల్వ సామర్థ్యం కలిగి ఉండటం మిల్లర్లకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వంలో పౌరసరఫరాల సంస్థ గాడి తప్పిందని సంస్థ 58,000 కోట్ల రూపాయల నష్టంలో ఉంటే 11,000 కోట్ల రూపాయల వరకు పూడ్చ గలిగామన్నారు. నిర్లక్ష్య పాలనవల్ల రాష్ట్ర ఖజానాపై భారం పడొద్దన్నారు. వానాకాలం సీజన్ లో ఏ రాష్ట్రంలో పండని విధంగా 47లక్షల రైతులు 66.07 లక్షల ఎకరాల్లో వరి 153 లక్షల మెట్రిక్ టన్నులు పండిందని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన్ ధాన్యానికి 35,000 కోట్ల నుండి40,000 కోట్ల రూపాయల మేర చెల్లించామని తెలిపారు. ఎస్ఎల్బిసి సొరంగ పనులు, డిండి ప్రాజెక్టు, మిర్యాలగూడ నియోజకవర్గంలో 5 లిఫ్టులు పూర్తి చేస్తామని, రహదారుల పనులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. నల్లగొండ కాంగ్రెస్ కంచుకోట అని కంచు కోటగానే ఉందన్నారు. వచ్చే నాలుగేళ్లలో మరింత ప్రగతి చూపుతామన్నారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో తొలుత కొనుగోలులో కొంత ఇబ్బంది రైతు నుండి దొడ్డ, సన్న రకాలు కొనుగోలు చేశామని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు, మిల్లర్లను ఇబ్బంది పెట్టే ప్రభుత్వం కాదని ఆయన అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో కరీంనగర్ జిల్లా నల్లగొండ జిల్లాలు పోటీ పడి రికార్డు స్థాయిలో పండించారని. రాష్ట్ర బిసి సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రాల్లో ధాన్యం అమ్ముకున్న రైతులు ఆనందంగా ఉన్నారన్నారు.కార్యక్రమంలో సూర్యతేజ రైస్ ఇండస్ట్రీస్ జయిని ప్రకాష్ రావు, జైని మురళి, పార్టనర్స్ పైడిమర్రి రంగనాథ్, పైడిమర్రి సురేష్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గంప నాగేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రేపాల మధుసూదన్, మిర్యాల మిల్లర్స్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, కార్యదర్శి వెంకటరమణ చౌదరి, మిల్లర్స్ ఉపాధ్యక్షులు గంటా సంతోష్ రెడ్డి, బండారు కుశలయ్య, గుడిపాటి నవీన్, మంచుకొండ వెంకటేశ్వర్లు, రాయిని శ్రీనివాస్, మాశెట్టి శ్రీనివాస్, పైడిమరి నరసింహారావు, గుడిపాటి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, రాష్ట్ర నాయకులు దిరావత్ స్కైలాబ్ నాయక్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.








# వైద్యం మహాప్రభో!

**యాదగిరిగుట్ట-నవభూమి:** యాదగిరిగుట్టలో వైద్యం అందని ద్రాక్షగానే మారిందన్న ఆరోపణలున్నాయి. రాష్ట్రనలుమూలల నుంచి యాదగిరీశుడి దర్శనానికి వేలాది మంది భక్తులు నిత్యం గుట్టకు వస్తుంటారు. ప్రాథమిక చికిత్స, వైద్యం కోసం దేవస్థానం ఆధ్వర్యంలో కొండకింద సింహద్వారం పక్కన ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. అలాగే యాదగిరిపల్లిలో ప్రభుత్వం పీహెచ్‌సీ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా కొండపైన, కొండకింద ఆస్పత్రులు కన్పించకుండా పోయాయి. అయితే గుట్ట గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో కొండకింద దేవస్థానం ఆధ్వర్యంలో ఆస్ప త్రి ఏర్పాటు చేసి అటు భక్తులు, ఇటు స్థానికులకు వైద్యసేవలు అందించారు. అదేవిధంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఒక మెడికల్ ఆఫీసర్‌తో వైద్యసేవలు అందించారు. పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో లేకుంటే దేవస్థానం ఆస్పత్రికి వెళ్లి వైద్యసేవలు చేయించుకొనే వారు. అప్పట్లో గ్రామపంచాయతీ జనాభా సుమారు 8వేలలోపు ఉండగా, స్వామివారిని దర్శించుకొనే భక్తుల సంఖ్య సుమారు 5వేల లోపు ఉండేది. దీంతో స్థానికులు, భక్తులకు వైద్యసేవలు అందించడం సులభంగా ఉండేది.యాదగిరిపల్లిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం కాస్త నిర్లక్ష్యానికి ప్రతిరూపంగా మారింది. ప్రభుత్వ పరంగా ఉన్న ఏకైక వైద్య సహాయం అరకొరగా అందుతోంది. ప్రభుత్వ వైద్యులు స్థానికంగా ఉండక హైదరాబాద్ నుంచి ఉదయం 9గంటలకు వచ్చి సాయంత్రం 4గంటల వరకు మాత్రమే అందుబాటులో ఉంటారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి డిసెంబరు 06** ధర్మారెడ్డి పల్లి గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సామ మధుసూదన్ రెడ్డి కుమార్తె శాన్వి రెడ్డి వివాహం హేమంత్ రెడ్డి తో హైదరాబాదులోని ఎస్ ఎన్ ఆర్ కళా కన్వెన్షన్ లో జరగక ఈ వివాహానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తోపాటు మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎలిమినేటి సందీప్ రెడ్డి,రాష్ట్ర టిఆర్ఎస్ నాయకులు క్యామ మల్లేశం, మాజీ ఎంపీపీ మడుగుల ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, భువనగిరి జిల్లా కిసాన్ సెల్ ల అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి, నాయకులు కొట్టం కరుణాకర్ రెడ్డి, ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, బత్తుల శ్రీశైలం, బోడీగా శంకరయ్య, తదితరులు నాయకులు ఉన్నారు.

# కాంగ్రెస్‌తోనే నేతన్నల సమస్యలకు పరిష్కారం



**భువనగిరి–నవభూమి:** రాష్ట్రంలో చేనేత కార్మికుల సమస్యలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పరిష్కారమవుతున్నాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం భూదాన్‌పోచంపల్లి పర్యటించిన ఎమ్మెల్యే ముందుగా రేవణపల్లిలో దివీస్ ల్యాబరేటరీస్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ప్రజాపాలన విజయోల్సవాల్లో భాగంగా చేనేత జౌళీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పట్టణంలోని ప్రధాన రహదారిపై నిర్వహించిన చేనేత ర్యాలీలో పాల్గొన్నారు. ప్రభుత్వం చేనేతకు చేయూత పథకం కింద భువనగిరి నియోజకవర్గ పరిధిలోని చేనేత కార్మికులకు మంజూరు చేసిన రూ.34,11,06,200 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల హామీలన్నీ అమలు చేసిన దమ్మున్న సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా ఉంటుందన్నారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేసేందుకు ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. అంతకుముందు ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా మునిసిపల్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి మునిసిపల్ సిబ్బందికి హెల్త్‌క్యాంపలు, పారిశుద్ధ్య సిబ్బందికి దుస్తులు, శానిటేషన్ కిట్స్‌తోపాటు మహిళా సంఘాల సభ్యులకు చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మునిసిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి, వైస్ చైర్మన్ బాత్క లింగస్వామియాదవ్, చేనేత జౌళీశాఖ ఆర్‌డీడీ పద్మ, డిప్యూటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ఏడీ కామల్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు నాయక్, తహసీల్దారు మహేందర్‌రెడ్డి, మండల వైద్యాధికారి శ్రీవాణి, జిల్లా చేనేత నాయకులు తడక వెంకటేష్, టైఅండ్‌డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పోచంపల్లి అర్బన్ బ్యాంకు చైర్మన్ తడక రమేష్, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు,

# మహనీయుల స్ఫూర్తి ప్రపంచానికి చాటాలి







**భువనగిరి–నవభూమి:** జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.పూలే , అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరిస్తున్న మందకృష్ణ మాదిగ, అనిల్ కుమార్ రెడ్డి.మాజి జెడ్పిటిసి కొంగరి గ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మందకృష్ణ మాదిగ, కుంభం అనిల్ కుమార్ రెడ్డి మహనీయుల స్ఫూర్తిని ప్రపంచానికి చాటి మనుషులంతా సమానమేనని మరోసారి రుజువు చెయ్యాలని ఎమ్మార్పీఎస్ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.పురపాలక కేంద్రంలోని ముక్తాపూర్ లో శుక్రవారం విగ్రహల కమిటీ, పవర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, మాజీ జెడ్పిటిసి కొంగరి భాస్కర్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించగా.ఈ కార్యక్రమానికిముఖ్య అతిథులుగా హాజరై విగ్రహాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్య ద్వారానే మనిషి ఉన్నత జీవితం ఉంటుందని నిరూపించడానికి తమ జీవితాలను పూర్తిగా త్యాగం చేసిన వ్యక్తులలో మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నారని వారు తెలిపారు.వారు చాటిన సిద్ధాంతాన్ని మనందరం పాటించి మనం ఉన్నత స్థాయికి అలాంటి ప్రతి ఒక్కరు ఉన్నత చదువుతోపాటు ఉన్నత సంస్కారం వైపు ప్రయాణించిన నాడే ఆర్థిక తో పాటు మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారు తెలియజేశారు.

# కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి



**మిర్యాలగూడ డిసెంబర్ 6 నవభూమి:–** అసమానతలు కులం లేని భారతదేశ కోసం డాక్టర్ బాబాసాహెబ్ బిఆర్ అంబేద్కర్ జీవిత లక్ష్యంగా చేసుకొని పని చేశారని, ఆయన ఆశయం కోసం నేటి సమాజం నడవాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు రెముడాల పరుశురాముడు అన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో బ్యాంకులు జాతీయకరణ జరగాలని పరిశ్రమంలో కార్మికులకు యాజమాన్యాలు వాటాలు ఇవ్వాలనే వారన్నారు,కార్మికుల కోసం 1948 లోనే కనీస వేతన చట్టం కోసం ఆయన కృషి అజరామయమని , అతడు ప్రజల కోసం ఆయన చేసిన కృషి అంతా ఇంత కాదన్నారు, అందుకే అట్టడుగు వర్గాలకి అంబేద్కర్ ఎప్పుడు వారి గుండెల్లో చోటు పదిలంగా ఉంచుకున్నారని ఆయన గుర్తు చేశారు,కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోడిరెక్క మల్లయ్య సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి, కేవిపిఎస్ నాయకులు దైద దేవయ్య జనార్ధన్ తక్కెళ్ళపల్లి ఏసుబాబు పళ్ళ బిక్షం, పూలమ్మ, అరుణ, ఉర్మిల పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి

## మన దేశ కీర్తి అంబేద్కర్...ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి డిసెంబర్ 6:–** బడుగు బలహీనర్గాల ఆరాధ్య దైవం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68 వ వర్ధంతి సందర్భంగా దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ తో కాంగ్రెస్ నాయకులతో కలిసి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు కాలినడకన వెళ్లి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దళిత చైతన్య మూర్తి మాత్రమే కాదన్నారు.న్యాయ శాస్త్రంలో గొప్ప పండితులు, గొప్ప పరిపాలన ధక్షకుడు, రచయిత ఆయనొక బహుముఖ ప్రజ్ఞావంతులు, దేశ భవితకు ఆయన ఆలోచనలు, వారి నిర్ణయాలు నేటికీ మూలాధారేనని అన్నారు. వారి స్ఫూర్తితో వారి ఆశయ సాధనలో భాగస్వామ్యం వహించాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదని అన్నారు.అంబేద్కర్ మన దేశ కీర్తి వారి జీవితాన్ని, ఆశయాలను భవిశ్యత్తు తరాలకు బోధించాలని అన్నారు. కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు కె.శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి. స్కై ల్యాబ్ నాయక్, పొదిలా శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, బెజ్జం సాయి, ఇజ్రాయిల్, గాయం ఉపేందర్ రెడ్డి, కాంతారెడీ, బసవయ్య గౌడ్, తాళ్లపల్లి రవి, ఉబ్బపల్లి కాషయ్య, కొండలు, కౌన్సిలర్ల కొమ్ము శ్రీనివాస్, మంద సైదులు, పందిరి అనిత, వార్డు ఇన్చార్జి షేక్ అబ్దుల్లా, బాల్గురి శ్రీనివాస్, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# బిఎల్ఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి

**మిర్యాలగూడ డిసెంబర్ 6:–** నల్గొండ జిల్లా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో శుక్రవారం డాక్టర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి బిఎల్ఎఫ్ నాయకులు వాస్కుల మట్ట య్యా, సైధమ్మ, భరత్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

